ఘనంగా ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల గ్రంధాలయం విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది, ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డోలా సంజయ్, యస్ చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ ప్రధాన అధికారి కె అశోక్ కుమార్, లైబ్రేరియన్ కె వెంకట రమణ, వివిధ విభాగాల అధిపతులు మరియు గ్రంధాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని సమ్మె బాట పట్టిన అంగన్‌వాడీలు

విశాలాంధ్ర - రాజోలు : అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అంగన్ వాడీ కేంద్రాలను మూసివేసి రాజోలు అంగన్వాడి ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్ల సంఘం ఆధ్వర్యంలో అంగన్వాడీలు సమ్మె బాట పట్టారు. ఈ సమ్మెకు రాజోలు ఎఐటీయూసి నాయకులు దేవ రాజేంద్రప్రసాద్ మద్దతు పలికారు. అలాగే సిఐటియు నాయకులు పీతల రామచంద్రరావు, బిఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పి ఆశా రాణి తదితరులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అంగన్ వాడీలకు కనీస వేతనం అమలు చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలని, ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను రద్దు చేయాలని, తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో అంగన్ వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

నష్టపోయిన అన్నదాతలను అన్నివిధాలా ఆదుకోవాలి

- శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర - మామిడికు దురు : ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలను, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంలో అధికార ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. రాజోలు నియోజక వర్గం తెలుగు రైతు అధ్యక్షులు ఈలి శ్రీనివాస్ నివాసంలో జరిగిన విలేఖరుల సమావేశంలో రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారని కోనసీమ జిల్లాలో వేలాది ఏకరల్లో వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి అని అన్నదాతలను అన్నివిధాలా ఆదుకోవాలని నష్టపరిహారాన్ని సత్వరమే అందించాలని డిమాండ్ చేశారు. అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, మాజీ జెడ్పీ చైర్మన్ నామన రాంబాబు, డొక్కా నాథ్ బాబు, షేక్ సుభాని, చిటికెల రామ్మోహన రావు, సంశాని పెద్ది రాజు, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్, బోనం బాబు, పెచెట్టి భాస్కర రావు, వర్ధినీడి బాబ్జీ, చుట్టుగుళ్ళ కిషోర్, అప్పారి వెంకటేశ్వర రావు, కదలి నూక రాజు, వాసంశెట్టి శంకర్రావు, ఇంటి గణపతి, జన సేన పార్టీ సమన్వయ కర్త మద్దా చంటిబాబు, శిరిగినీడి వెంకటేశ్వర రావు, కొమ్ముల జంగమయ్య, మట్టా సత్తిబాబు, కంకిపాటి నరసింహా రావు, ఇంటి మహేంద్ర,కోలా సురేష్ పాల్గొన్నారు.

నిరసన దీక్షలు విరమణ

-దళిత రైతులకు ఆర్డీవో హామీ

విశాలాంధ్ర - జగ్గంపేట : జగ్గంపేట మండలం భలబద్రపురంలో సీలింగ్ భూమిని సాగు చేసుకుంటున్న దళిత రైతులకు పట్టాలు ఇవ్వాలనే డిమాండ్‌తో చేస్తున్న నిరసన దీక్షలను మంగళవారం విరమించారు. ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం అధ్వర్యంలో గత 16 రోజులుగా తహశీల్దార్ కార్యాలయం వద్ద సాగులో ఉన్న దళిత రైతులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్షలు చేస్తున్నారు. ఆ నిరసన కార్యక్రమాల్లో వంటా వార్పు నిర్వహించి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న పెద్దాపురం ఆర్డీవో జె సీతారామారావు జగ్గంపేట చేరుకుని రైతుకూలీ సంఘం నాయకులతోను, దళిత రైతులతో చర్చలు జరిపారు. రీ సర్వే చేసి పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని ఆర్డీవో హామీ ఇచ్చారు. దీంతో వారూ నిరసన దీక్షలను విరమించారు. అంతకు ముందు ఈ నిరసన చేస్తున్న దళిత రైతుల వద్దకు జగ్గంపేట ఎమ్మెల్యే, టిడిపి నేత జ్యోతుల నెహ్రూ, టిడిపి నాయకులు చేరుకుని సంఘీభావం తెలిపారు.

లక్ష 7 వేల ఓటరు దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర - కాకినాడ : ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ -2024 భాగంగా ఇప్పటి వరకు ఫారం 6, 7, 8 ద్వారా 1,07,063 దరఖాస్తులు వచ్చాయని కాకినాడ సిటీ నియోజక వర్గ ఈఆర్వో, నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు చెప్పారు. వచ్చిన దరఖాస్తులు, వాటి పరిష్కారం పై మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఫారం 6,7,8 ద్వారా వచ్చిన దరఖాస్తుల ప్రగతిని ఈఆర్వో నాగ నరసింహారావు రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. వచ్చిన దరఖాస్తుల్లో దాదాపు 83,276 పరిష్కరించామన్నారు. 9790 దరఖాస్తులను వివిధ కారణాల వల్ల తిరస్కరించామని చెప్పారు. వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తున్నామని చెప్పారు. కేవలం 12 శాతం దరఖాస్తులు మాత్రమే పరిష్కరించాల్సి ఉందన్నారు. కొత్త ఓటర్ల నమోదు, నాన్ ట్రేస్డ్ ఓటర్లకు సంబంధించి రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపించిన నోటీసుల వివరాలు, మార్పులు చేర్పులకు సంబంధించిన సమాచారాన్ని ఆయన నాయకులకు వివరించారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు రావూరి వెంకటేశ్వరరావు(వైయస్సార్సీపి), తుమ్మల రమేష్, గదుల సాయిబాబా (టిడిపి) అప్పారావు(బీఎస్పీ), రాంబాబు (అమ్ ఆద్మీ పార్టీ), ఏఈఆర్వోలు, సీతాపతి రావు, మురళీకృష్ణ, హరిదాసు, నాగశాస్త్రులు, జాన్ బాబు వరహాలయ్య, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు బోధనలు ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర - కరప : యువత ఏసుక్రీస్తుని బోధనలు ఆదర్శంగా తీసుకుని జీవించాలని కాకినాడ రూరల్ శాసన సభ్యులు మాజీ మంత్రి వర్యులు కురసాల కన్నబాబు పేర్కొన్నారు. కరప మండలం నడకుదురు గ్రామంలో పూర్ణ ఫంక్షన్ హాల్ నందు జరిగిన మండల పాస్టర్స్ ఫెలోషిప్స్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రాజ్ కుమార్, ఎస్ఏ గాడ్విన్, జోసెఫ్ బెన్ని, వైజాగ్ సాల్మన్ రాజు, క్రిష్టఫర్, నక్క సత్తిబాబు, జవ్వాది సతీష్, ఎంపీటీసీ పైల రామలక్ష్మి గోవిందు, తదితర నాయకులు పాల్గొన్నారు.

గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - రామచంద్రపురం : అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం దేశవ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా రామచంద్రపురం బ్రాంచ్ పరిధిలోని గ్రామీణ తపాలా ఉద్యోగులంతా సమ్మెలో పాల్గొన్నారు. సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని, ఎనిమిది గంటలు పని విధానం ఉండాలని 12,24, 36 సర్వీస్ కల ఉద్యోగులకు అదనపు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్సును ఐదు లక్షలకు పెంచాలని, మెడికల్ సౌకర్యం కల్పించాలని 180 రోజుల సెలవులను నగదుగా మార్చుకునే సౌకర్యం వెంటనే ఇవ్వాలని కోరుతూ స్థానిక ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట కోరికలకు మద్దతుగా ఉద్యోగులంతా నినాదాలు చేశారు. ముందుగా ఉద్యోగులు ఏర్పాటు చేసిన ధర్నా శిబిరాన్ని పట్టణ ఏఐటీయుసి అధ్యక్షులు ఉండవల్లి గోపాలరావు, సిపిఐ కార్మిక నాయకులు పెద్దిరెడ్డి రాములు ప్రారంభించారు. ఏఐటీయుసి నాయకులు వి గోపాలరావు మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మెకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు పెద్దిరెడ్డి రాము, ఉద్యోగ సంఘాల అధ్యక్ష కార్యదర్శ కోశాధికారులు వై స్పర్జన్ రాజు, ఎస్‌వి వినేశ్వరరావు, వై కామేశ్వరి, జి రామకృష్ణ, వి వీరయ్య చౌదరి, జి రామకృష్ణ చౌదరి, పి గణేష్ కుమార్ ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. బ్రాంచి పరిధిలోని 170 మంది ఉద్యోగులకు గాను 150 మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొనడం విశేషం. కొంతమంది సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి మీరు కొత్తవారు అని భయపెట్టినప్పటికీ, స్వచ్ఛందంగా ఉద్యోగులంతా సమ్మెలో పాల్గొనడం గొప్ప విశేషంగా భావిస్తున్నారు. సమ్మె రామచంద్రపురంలో విజయవంతం అవడం పట్ల ఉద్యోగ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వై స్పర్జన్ రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ రేపటినుండి ప్రతి గ్రామం పర్యటిస్తామని సమ్మె మరింత ఉధృతం చేయడానికి పట్నంలోని కార్మికులను కార్మిక సంఘాల నాయకులను కలుస్తామని తెలిపారు.

ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం

విశాలాంధ్ర -చాగల్లు : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం గంగలకుర్రు గ్రామానికి చెందిన పులి దిండి వరప్రసాద్ (26) అనే ట్రాక్టర్ డ్రైవర్, అదే మండలం ముక్కామల గ్రామానికి చెందిన గుత్తుల విజయరాజు (28) అనే జెసిబి డ్రైవర్ కాంట్రాక్ట్ ఉద్యోగరీత్యా దేచెర్ల గ్రామంలోని త్రివేణి గ్లాస్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నారు.వీరి ఇరువురు చాగల్లు గ్రామంలో నివాసముంటున్నారు. మంగళవారం మధ్యాహ్నం సుమారు ఒంటి గంట సమయంలో భోజన పార్సిల్లతో ఉన్న గ్లామర్ ద్విచక్ర వాహనంపై వీరి ఇరువురు ప్రయాణిస్తూ పంగిడి నుండి నిడదవోలు వైపు వెళుతున్న %ూ్రా 29ఎ% 1999 అనే టిప్పర్ లారీ కింద పడిపోయారు.ఈ ప్రమాదంలో గుత్తుల విజయరాజుకు తీవ్ర గాయాలు కాగా, వరప్రసాద్ కు స్వల్ప గాయాలయ్యాయి.ప్రమాద ఘటన స్థలంలో ఉన్న స్థానికులు వెంటనే స్పందించి 108 వాహనానికి సమాచారం అందించగా బాధితులను వైద్య సహాయం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న చాగల్లు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్ ని క్రమబద్ధీకరించి,జరిగిన సంఘటనపై విచారణ జరుపుతున్నారు.

కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల పర్మినెంట్ కోరుతూ 27 నుంచి సమ్మెకు సిద్ధం

విశాలాంధ్ర - కాకినాడ : ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసి అనుబంధ సంఘం, స్వతంత్ర సంఘాలు తల పెట్టిన కాకినాడ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 27 తేదీ నుండి జరగనున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమ్మె నోటీసును నిన్న సాయంత్రం కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావుకి అందించడం జరిగింది. ఈ సమ్మెను జయప్రదానికే మంగళవారం ఉదయం కాకినాడలో ఉన్న 14వ సర్కిల్, 13 సర్కిల్లో పర్యటించి స్థానిక కార్మికుల సమస్యలు తెలుసుకుంటున్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం కాకినాడ కమిటీ సభ్యులు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని, ఈ హామీ అమలు కొరకే డిసెంబర్ 27వ తేదీ నుండి మున్సిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్, పార్క్ మద్దూర్, స్ట్రీట్ లైట్స్,టిప్పర్స్ డ్రైవర్స్ తదితర రంగాల వారు సమ్మె బాట పటనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, అప్పన్న, సత్యనారాయణ, అప్పన్న, శ్రీను, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో మహిళలకు రక్షణేది

సుంకర పావని తిరుమల కుమార్

విశాలాంధ్ర - కాకినాడ : వైసీపీ ప్రభుత్వ పాలనలో మహిళల ఆత్మ గౌరవానికి భంగం కలిగించే ఘటనల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. విస్తీర్ణంలోనూ, జనాభాలోనూ మనకంటే పెద్దదైన మహారాష్ట్ర ఈ అంశంలో రెండో స్థానంలో ఉండగా..ఏపీలో అక్కడి కంటే ఎక్కువగా ఈ నేరాలు చోటుచేసుకున్నాయి. ఐపీసీలోని సెక్షన్ 509 కిందకు వచ్చే ఈ తరహా నేరాలు గతేడాది దేశవ్యాప్తంగా 8,972 నమోదు కాగా..వాటిలో 3,145 (35.05 శాతం) ఏపీలోనే ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. జాతీయ స్థాయిలో ఈ నేరాల రేటు 1.3 శాతం కాగా..ఏపీలో ఏకంగా 11.9 శాతంగా ఉంది. అంతేకాదు వ్యభిచారం కోసం మహిళల అక్రమ రవాణా అత్యధికంగా జరుగుతున్న రాష్ట్రాల జాబితాలో ఏపీ మూడో స్థానంలో ఉంది. జాతీయ నేర గణాంక సంస్థ (ఎన్సీఆర్బీ) సోమవారం విడుదల చేసిన వార్షిక నేర నివేదిక-2022 ఈ వివరాలు వెల్లడించింది. ఆ గణాంకాలు విశ్లేషిస్తే మన రాష్ట్రంలోని దారుణ పరిస్థితులు కళ్లకు కడుతున్నాయి. మహిళలపై నేరాలు రేటు జాతీయ స్థాయిలో 66.4 శాతం ఉండగా..ఏపీలో మాత్రం 96.2 శాతం ఉంది. ఆర్థిక నేరాల రేటు జాతీయ స్థాయిలో 14 శాతం ఉండగా..ఏపీలో 17.5 శాతం ఉంది. ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారంటూ నమోదు చేసిన కేసుల సంఖ్య కూడా పెరిగింది. 2021లో ఇలాంటివి 115 కేసులు పెట్టగా..గతేడాది 134 కేసులు నమోదుచేశారు. వైసీపీ పాలన లోమానవ అక్రమ రవాణా కేసుల్లో ఏపీ దేశంలో నాలుగో స్థానంలో ఉందన్నారు.

భారీ అన్నదానం

విశాలాంధ్ర - తాళ్ళపూడి : కార్తీక వన సమారాధన సందర్భంగా వేగేస్వరపురం గోదావరి నది తీరంలో గల ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో భారీగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపుగా 3000 మందికి పైగా భక్తులు హాజరయ్యారని నిర్వాహకులు తెలిపారు. సంకాబత్తుల కుటుంబీకుల ఆధ్వర్యంలో ఇటీవల పునర్నించిన ఆలయం వద్ద పూజలు నిర్వహించారు. సర్పంచ్ పరశ రామారావు, ఎంపీటీసీ లక్ష్మణ రావు తదితరులు పాల్గొన్నారు.

గుర్రపు డెక్క తొలగించాలి

విశాలాంధ్ర - తాళ్ళపూడి : కొవ్వాడ కాలవ లో పెరిగిపోయిన గుర్రపు డెక్క కారణంగా నీరు కదిలి వెళ్లలేని పరిస్థితిలో పొలాలపై ఎగబ్రాకి తీవ్రంగా నష్ట పోతున్నామని ,గుఱ్ఱపుడెక్క తొలగించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ తాళ్ళపూడి మండలం లోని పోచవరం, బయ్యవరం తాడిపూడి గ్రామాల రైతులు ఓ వినతి పత్రాన్ని తాళ్ళపూడి ఎంపీడీఓ రమణ కు అంద చేశారు. వినతి పత్రం అందించిన వారి లో అనపర్తి ప్రసాద్, నిరుకొండ రమేష్ తదితరులున్నారు.

ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలి

విశాలాంధ్ర -చాగల్లు : చాగల్లులోని ఎస్సీ ఏరియా కొత్త పేటకు అంబేద్కర్ సమతనగర్‌గా పేరు పెట్టినట్టు బహుజన రచయితల వేదిక రాష్ట్ర కన్వీనర్ నేలపూరి రత్నాజీ తెలిపారు. ఇకపై పేటల్ని హరిజన పేట అని పిలిపించు కోరాదని మన ఆత్మగౌరవాన్ని చాటుకొనే విధంగా మన మూలవాసి మహనీయుల పేర్లతో వీధి పేర్లను సూచించే విధంగా చిరునామా బోర్డులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ బోర్డు ఏర్పాటుకు సహకరించిన వారికి అభినందనలు తెలిపారు పీతల నాగరాజు, శ్రీను,చిన్నం భీమరాజు,కంచుమర్తి సుబ్బారావులు పాల్గొన్నారు

దేశవ్యాప్త సమ్మెలో మండపేట తపాలా ఉద్యోగులు

విశాలాంధ్ర - మండపేట : అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగ సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం ఉదయం నుండి దేశవ్యాప్త సమ్మెలో భాగంగా స్థానిక ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట ఉద్యోగుల సంఘం కార్యదర్శి ఎస్‌వివి మునేశ్వరరావు ఆధ్వర్యంలో ఉద్యోగులంతా ధర్నా నిర్వహిం చారు. ఉద్యోగులకు సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని, ఎనిమిది గంటలు మాత్రమే డ్యూటీ కల్పించాలని సీనియర్ ఉద్యోగులకు అదనపు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని మెడికల్ సౌకర్యం కలుగచేయాలని, గ్రాడ్యుటీ, ఇన్సూరెన్సును ఐదు లక్షలకు పెంచాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం కోశాధికారి వై కామేశ్వరి, కెవి నారాయణరావు, కొండపల్లి సూర్యనారాయణ, సిహెచ్ శ్రీనివాస్, జి వెంకట్రావు, ఎం అనూష, కే అనుష, ఎస్ దుర్గాదేవి గ్రామీణ తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన

విశాలాంధ్ర - దేవరపల్లి: ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత అవగాహన కల్పించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పేర్కొన్నారు. దేవరపల్లలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సామాజిక సాధికార బస్సు యాత్రపై సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు ఈ నెల 17వ తేదీన సామాజిక సాధికారిక బస్సు యాత్ర ప్రారంభిస్తున్నామని దీనికి అందరూ సహకరించాలని అన్నారు. గోపాలపురం నియోజకవర్గం వైసీపీ పరిశీలకుడు గన్నమని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాబోవు లోక్సభ అసెంబ్లీ ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ఏఎంసీ చైర్మన్ జి జనార్ధన రావు దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు దేవరపల్లి మండల వైసీపీ అధ్యక్షుడు కూచిపూడి సతీష్ వైసీపీ నేతలు మేడిపోయిన గంగరాజు గడ జగదీష్ మాధవరపు వెంకటేశ్వరరావు కడిమి రాజు సాది సుబ్బారావు గుత్తికొండ అచ్యుత రావు నరహరిశెట్టి రాజేంద్ర బాబు కవల శ్రీనివాస్ దుగ్గిన గంగాధరరావు మండలంలోని వైసీపీ నేతలు పాల్గొన్నారు.

రైతులకు ఆత్మస్థైర్యం కల్పించడమే కమిటీ లక్ష్యం

కేఎస్ జవహర్

విశాలాంధ్ర - సీతానగరం : మిఛౌంగ్ తుపాను బారిన పడ్డ ప్రతి రైతుకు ఆత్మస్థైర్యం కల్పించడమే మా కమిటీ లక్ష్యమని రాజమండ్రి పార్లమెంట్ అధ్యక్షులు కొత్తపల్లి శామ్యూల్ జవహర్ అన్నారు. మండలంలోని ముగళ్ళ గ్రామంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ బొడ్డు వెంకట రమణ చౌదరి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో మాజీ మంత్రి కేఎస్ జవహర్ మాట్లాడుతూ మిఛౌంగ్ తుఫాన్ ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతులు దయనీయ స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో టీడీపీ జాతీయ అధ్య క్షులు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నూతన కమిటీ ఏర్పాటు చేశామన్నారు. దీనిలో భాగంగా రాజానగరం, అనపర్తి నియోజక వర్గాల్లో ముమ్మరంగా పర్యటిస్తున్నామని, రైతు సమస్యలను తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పైస్థాయికి తెలుపుతున్నమన్నారు. పేరుకే రైతు బరోసా కేంద్రాలు ఉన్నాయనీ వాటి ద్వారా ఫలితం సున్యం అని ఎద్దేవా చేశారు. రైతులను అందుకుంటమనే బరోసా కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందారని మండిపడ్డారు. కూరగాయకి కూరగాయకి మధ్య వ్యత్యాసం తెలియని అయోమయం స్థితిలో ముఖ్య మంత్రి జగన్ ఉన్నారని దుయ్యబట్టారు. మిఛౌంగ్ తుఫాన్ తో నష్టబొయిన ప్రతిఒక్కరికీ న్యాయం చేస్తారని బరోసా కల్పించారు. రాష్ట్ర టీడీపీ కార్యదర్శి, నియోజకవర్గ పార్టీ ఇన్ చార్జి బొడ్డు వెంకట రమణ చౌదరి మాట్లాడుతూ మిఛౌంగ్ తుఫానుతో రైతులకు అపార నష్టం వాటిలిందన్నారు. ఒక్క సీతా నగరం మండలంలోనే వరి, మొక్క జొన్న, పుగాకు సాగు చేస్తున్న రైతులు ఏకరినికి సుమారు 40 నుండి 80 వెల వరకు నష్టపోయారని ఆరోపించారు. ఈ సమావేశంలో తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కందుల బాబు రాయుడు,నూతన కమిటీ సభ్యులు మోక ఆనంద్ సాగర్,ఆళ్ళ గోవిందు, నాయకులు కొల్లం రత్నం,సంగీత సత్తిబాబు,గద్దె సురేష్, కంద్రు శ్రీనివాస్, కృష్ణ చైతన్య, గెడ్డం తిమ్మారావు, చిట్టూరీ రంగారావు మొదలగు టిడిపి నాయకులు ఉన్నారు.

పంట పొలాల పరిశీలన

విశాలాంధ్ర - పిఠాపురం టౌన్ : నియోజవర్గంలో తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాల పరిశీలించడానికి పిఠాపురం నియోజకవర్గానికి ఒక కమిటీ పంపించడం జరిగిందని, ఆ కమిటీతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే వర్మ అన్నారు. ఏ కమిటీ టీం సభ్యులు ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, రమణ బాబు, మరియు నియోజకవర్గం పరిశీలకులు బోళ్ళ వెంకటరమణ ఉండగా మిచౌంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన, మునిగిపోయిన పంటలను రమణక్కపేట వివిధ గ్రామాలలో పరిశీలించామన్నారు. అనిశెట్టి సత్యానంద రెడ్డి, కృష్ణా రెడ్డి, సకుమళ్ళ గంగాధర్, ఎలుబండి రాజారావు, ఆడగార్ల శివ పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర - కాకినాడ : ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం యూనియన్ అధ్యక్షులు ఉండవల్లి గోపాల రావు అధ్యక్షతన రామ చంద్రా పురం చెలికాని రామారావు స్మారక భవనం నందు జరిగినది. ఈ సమావేశానికి యూనియన్ జిల్లా అధ్యక్షులు కె సత్తిబాబు, ఏఐటీయూసి పట్టణ ఆర్గనైజింగ్ కార్యదర్శి పెద్ది రెడ్డి రాములు ముఖ్య అతిథిగా హాజరైనారు. ముఖ్యంగా మునిసిపల్ కార్మికుల దీర్ఘ కాలికంగా అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపల్ జేఏసీగా ఏర్పడి ఈనెల డిశంబర్ 27వ తేదీ నుంచి నిరవధిక సమ్మె సైరన్ మోగించనుంది. రామచంద్రాపురం సమావేశంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పుల బాబీ, జిల్లా ప్రధానకార్యదర్శి నిమ్మకాయల శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి గొరిపర్తి రాజు, బుంగా లక్ష్మణ్, మీరు ఫోన్ చేసి అడగండి భార్గవ రాజు, కంకిపాటి నాగబాబు, అమలదాసు మాచరయ్య, సంపర సుధ, మందపల్లి అన్నవరం, వద్దాది రవిలు వేదికపై ఆశీనులు అయ్యారు. ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమ్మె సమాయత్తం సమావేశం పై చర్చించి ఈ క్రింది తీర్మానాలు చేసింది. ప్రచారం కోసం డిశంబర్ 18,19,20 మూడు రోజులు గేట్ మీటింగ్స్ పెట్టి సమ్మెలో డిమాండ్లను వివరించాలని. జిల్లా కరపత్రం వేసి పంపిణీ చేయాలని. అనంతరం 23వ తేదీ (శనివారం) జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసి మునిసిపాలిటీలో అన్ని వర్గాల కార్మికులకు పూర్తి స్థాయి సమీకరణ చేయాలని ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు హాజరు కానున్నారని సత్తి బాబు ప్రయూపాదించారు. సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. సంపర సుధ వందన సమర్పణతో సమావేశం ముగిసినది.

కనీస వేతనాలు అమలు చేయాలి అంగన్‌వాడీల సమ్మె

విశాలాంధ్ర - పెద్దాపురం : అంగ న్వాడీలకు కనీస వేతనాలు అమలు చేయాలంటూ పెద్దాపురం ఐసిడిఎస్ సీడీపీఓ కార్యాలయం వద్ద మంగళవారం అంగన్వాడీ వర్కర్లు సమ్మె నిర్వహించారు. ప్రాజెక్టు పరిధిలోని 283 అంగన్వాడీ కేంద్రాలను మూసివేసి వర్కర్లు, ఆయాలు నిరసన సమ్మె బాట పట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు దాడి బేబీ మాట్లాడుతూ అంగన్వాడీల వేతనాలు పెంచుతామని చెప్పి ఇంత వరకు అమలు చేయలేదన్నారు. ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మెను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు డి క్రాంతికుమార్. అంగన్వాడీ నాయకులు నాగమణి, అమల, ఎస్తేరురాణి, ఫాతిమా, పద్మ, సూర్యకుమారి, దేవి. అన్నపూర్ణ, లక్ష్మి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో వన సమారాధన

విశాలాంధ్ర కొవ్వూరు : కొవ్వూరు మండలం దొమ్మేరులో మంగళవారం బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా వన సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి రాష్ట్ర, జిల్లాస్థాయి నాయ కులు హాజరయ్యారు. ముందుగా ఉసిరి చెట్టు వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం వన సమారాధన నిర్వహించారు పట్టణ బిజెపి అధ్యక్షులు మడిచర్ల రామచంద్రరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిమిరాధ తదితరుల నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరు లక్ష్మీనారాయణ డాక్టర్ అనురాధ నీరుకొండ, సూర్యనారాయణ, శ్రీదేవి జిల్లా ఉపాధ్యక్షులు, 9వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మురళీకృష్ణ రాష్ట్రకార్యవర్గ సభ్యురాలు హారిక కమలమిత్ర భువనేశ్వరి, కొవ్వూరు అసెంబ్లీ కన్వీనర్ ఎం ఆంజనేయులు కో కన్వీనర్ బీవీ ముత్యాలరావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు బేగ్, కొండపల్లి రత్న సాయి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగలగోపి శ్రీనివాస్, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు పిక్కి నాగేంద్ర, జిల్లా కేశవ్ పాల్గొన్నారు

గోదావరి నదిపై ఉన్న వంతెనలు ప్రశ్నార్థకం

మాజీ ఎమ్మెల్యే టీవీఆర్

విశాలాంధ్ర కొవ్వూరు : కొవ్వూరు ఇసుక రాంపులలో డ్రెజ్జింగ్ యంత్రాలు ఉపయోగిం చడంపై మాజీ ఎమ్మెల్యే జనసేన కొవ్వూరు నియోజకవర్గం ఇంచార్జ్ టీవీరామారావు మండి పడ్డారు. ఆయన పట్టణ పరిధిలోని ఇసుక రాంపులను హఠాత్తుగా పరిశీలించారు. ఆయన పరిశీలనలో రాత్రిపూట ఈ యంత్రాలను ఉపయోగించి న ఒడ్డుకు ఇసుకను తెస్తున్నట్లు గుర్తించారు. ఇలా యంత్రాలను ఉపయోగించడం వల్ల నదిలోకి వెళ్లి ఇసుక తీసే కార్మికులతో పాటు బోటు యజమానులు కూడా నష్టపోతున్నారని కార్మికులైతే తినడానికి తిండి లేక అల్లాడుతున్నారని ధ్వజమెత్తారు. గోదావరిపై ఉన్న రోడ్ కం రైల్వే బ్రిడ్జి నూతనంగా నిర్మించిన గ్రామన్ ఇండియా బ్రిడ్జి, పాత రైలు వంతెన దగ్గర అత్యంత సమీపంలో ఇసుకనుతీయడం వల్ల వంతెనల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. వీటిని నివారించే మైనింగ్ అధికారులు సైతం నోరు మెదపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన అధ్యక్షులు దేగల రాము పలువురు నాయకులు పాల్గొన్నారు.

కష్ట సుఖాలు తెలుసుకుంటూ..

విశాలాంధ్ర - సీతానగరం: ఇంటి ఇంటికి కష్ట సుఖాలు తెలుసుకుంటూ మంగళవారం రఘుదేవపురం గ్రామంలో రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ముఖ్య అతిథిగా నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలో ఇంటి ఇంటికి తిరుగుతూ అవ్వా, అమ్మా, అన్నా, తమ్ముడూ అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ వారి కష్ట సుఖాలు తెలుసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడుగుతూ ఉత్సాహంగా ఉల్లాసంగా ముందుకు సాగిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించడమే ధ్యేయంగా సీఎం జగన్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రాలీల, ఉప సర్పంచ్ పట్టపగలు విష్ణు ప్రసాద్, జి త్రిమూర్తులు, డాక్టర్ బాబు, కన్వీనర్ గంటా శ్రీనివాస్, కో కన్వీనర్ కె హరిబాబు, చలమల సుజిరాజు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో మహిళలకి రక్షణ లేదు

విశాలాంధ్ర - అమలాపురం : ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పరిపాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి మహిళా అధ్యక్షురాలు పెచెట్టి విజయలక్ష్మి విమర్శించారు. మంగళవారం అమలాపురం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు శాపంగా మారిందని ఏ రంగంలోనూ మహిళలకి రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు మాట్లాడుతూ జగన్ పాలన మరో మూడు నెలల్లో అంతం కానుందన్నారు.

మహిళలపై దాడులు నియంత్రించండి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మహిళల ఆత్మ గౌరవానికి భంగం కలిగించే ఘటనల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘాల దేవి పేర్కొన్నారు. ఆమె నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర విస్తీర్ణంలోనూ, జనాభాలోనూ మనకంటే పెద్దదైన మహారాష్ట్ర ఈ అంశంలో రెండో స్థానంలో ఉండగా, మహారాష్ట్రలో కంటే ఎక్కువగా ఆంధ్ర రాష్ట్రంలో ఈ నేరాలు చోటుచేసుకున్నాయన్నారు. ఐపీసీలోని సెక్షన్ 509 కిందకు వచ్చే ఈ తరహా నేరాలు గతేదాది దేశవ్యాప్తంగా 8,972 నమోదు కాగా. వాటిలో 3,145 (35.05 శాతం) ఏపీలోనే ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందని,జాతీయ స్థాయిలో ఈ నేరాల రేటు 1.3 శాతం కాగా, ఏపీలో ఏకంగా 11.9 శాతంగా ఉందన్నారు. అంతేకాదు వ్యభిచారం కోసం మహిళల అక్రమ రవాణా అత్యధికంగా జరుగుతున్న రాష్ట్రాల జాబితాలో ఏపీ మూడో స్థానంలో ఉందన్నారు. రాష్ట్రంలో మహిళలు, బాలలు, వృద్ధులపై నేరాలు విపరీతంగా పెరిగాయని, ఆర్థిక, సైబర్ నేరాలు ఎక్కువయ్యాయి. హత్యాయత్నాలు, అపహరణలు పెరిగాయన్నారు. జాతీయ నేర గణాంక సంస్థ సోమవారం విడుదల చేసిన వార్షిక నేర నివేదిక-2022 ఈ వివరాలు వెల్లడించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సావిత్రి, కొత్త రమ,గౌరీ, పద్మ, పాల్గొన్నారు.

పాడి రైతులకు రుణాలు

విశాలాంధ్ర - లింగపాలెం : జగనన్న పాల వెల్లువలో అమూల్‌కు పాలు విక్రయించే పాడి రైతులకు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నుంచి రుణాలు అందిస్తున్నామని లింగపాలెం పశు వైద్యాధికారి బి.మహేష్ తెలిపారు. మండలంలో అమూల్‌కు వెయ్యి లీటర్ల పాలు సరఫరా జరుగుతుందని, దీనిని మరింత పెంచే చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పాడి రైతులను ప్రోత్సహించేందుకు పలు సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. గేదెలను పెంచే వారికి రూ. 30 వేలు చొప్పున వీటిని కొనుగోలు చేసేందుకు రూ. లక్ష చొప్పున రుణాలు ఇస్తున్నట్టు తెలిపారు. అర్హులైన వారందరికీ రుణాలు ఇస్తామని అన్నారు. రుణాలు కావాల్సిన లబ్ధిదారులు8688059880 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు. పాల దిగుబడులను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాటు పూర్తి చేయాలి

- జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి

విశాలాంధ్ర భీమవరం: భీమవరంలో రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లు వేగవంతం చెయ్యాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి సంబంధిత అధికార్లను ఆదేశిం చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి భీమ వరం పర్యటన నేపథ్యంలో మంగళవారం స్థానిక బైపాస్ రోడ్ లోని గ్రంధి వెంకటేశ్వర రావు ప్రభుత్వ జూనియర్ కాలేజీ వెనుక లేబెట్ లో స్థభా వేదిక, పురపాలక సంఘం ప్రక్కన లూథరన్ హైస్కూలు గ్రౌండులో హెలిప్యాడ్ ను జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి సంభంధిత అధికారులతో కలసి పరిశీలించారు. సభాస్థలి, హెలిప్యాడ్ సంబంధించిన మ్యాప్ లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు జిల్లా జాయింటు కలెక్టరు జారీ చేశారు. జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. సభావేదిక, హెలిప్యాడ్ స్థలాల్లో ఇంకా మిగిలి ఉన్న వర్షపు నీటిని తొడించి, నేల చదును చేయాలన్నారు. హెలిప్యాడ్ గ్రౌండింగ్, సభాస్థలి ఏర్పాట్లు, వాహనాలు పార్కింగు, బారికేట్లు, తదితర ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చెయ్యాన్నారు. శాఖలు వారీగా కేటాయించిన పనులు అంత్యంత బాధ్యతతో సమన్వయంతో పనిచేసి సకాలంలో పూర్తి చెయ్యాలన్నారు ఏ రోజు చేసిన పనులను ఆ రోజు సాయంత్రానికి జిల్లా కలెక్టరు కార్యాలయానికి పూర్తి స్థాయి నివేదికలు ఇవ్వాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్ .రామ్ సుందర్ రెడ్డి సంబంధిత అధికార్లకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు, జిల్లా ఆర్, బి శాఖ అధికారి బి లోకేశ్వర రావు, పురపాలక సంఘం కమీషనరు యం శ్యామల, మున్సిపల్ ఇంజనీరు పి త్రినాధ రావు, ఏసిపి పి గౌరు, మండల సర్వేయరు జి నాగబాబు, టౌన్ సర్వేయరు రామా భాయి, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర సహకార బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - ముదినేపల్లి : కేంద్ర సహకార బ్యాంక్ అందిస్తున్న సౌకర్యాలను సద్విని యోగం చేసుకోవాలని బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్ అన్నారు. జిల్లా కో-ఆపరేటివ్ సహకార కేంద్ర బ్యాంకు ఖాతాదారులకు అందిస్తున్న సేవలు, సౌకర్యాలపై కేంద్ర బ్యాంకు చైర్మన్, సీఈఓ ఆదేశానుసారంగా నాబార్డు వారి సౌజన్యంతో జరుగుతున్న డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత అవగాహన కళాజాత కోడూరు, చినపాలపర్రు గ్రామాల్లో రవితేజ కళాజాత సభ్యులు వీరయ్య బృందం ప్రజలను ఆకట్టుకునే విధంగా పాటలు, నాటికల రూపంలో ప్రదర్శించారు. మేనేజర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ రుణ సౌకర్యాల కోసం పొదుపు ఖాతా తెలిస్తే బహుళ ప్రయోజనాలు ఉంటాయన్నారు. పీఎం జీవన్ జ్యోతి, పిఎం సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, కిసాన్ క్రెడిట్ కార్డు, నగదు రహిత లావాదేవీలు, ఏటీఎం, రూపే, డెబిట్ కార్డు వాడకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సత్య శ్రీనివాసరావు, కళాజాత సభ్యులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షణ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర - కరప : గత మూడు నెలలుగా సమగ్ర శిక్షణ ఉద్యోగులకు వేతనాలు చెల్లించక ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వం తక్షణమే వేతనాలు చెల్లించి ఆదుకోవాలని సమగ్ర శిక్షణ ఉద్యోగులు సిఆర్పి పలక రాజు తెలిపారు. ఈ సందర్భంగా డిమాండ్లతో కూడిన వింత పత్రాన్ని ఎంఈఓ బులి కృష్ణవేణి, సెకండ్ ఎంఈఓ పి సత్యనారాయణకు అందించారు. రాష్ట్ర సమగ్ర జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు కరప విద్యా వనరుల కేంద్రం నందు సమగ్ర శిక్ష ఉద్యోగులు మూకుమ్మడిగా సామూహిక సెలవును ప్రకటించుకున్నామని విజయవాడలో జరుగు ధర్నాకు సంఘీభావంగా మంగళవారం నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. సజ్జల రామకృష్ణారెడ్డికు, ఎస్‌పిడికి వినతులు పెట్టుకున్నప్పటికీ మా సమస్యలపై ఎటువంటి స్పందన లేకపోవడంతో ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ప్రతి నెల ఒకటో తారీఖునకు జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో సారా కుమారి, పి సత్యనారాయణ, సునీత, నాగలక్ష్మి, అనంతలక్ష్మి, సుజాత, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టాన్ని పారదర్శకంగా అంచనా చేయాలి

విశాలాంధ్ర - కిర్లంపూడి : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పంట నష్టాన్ని అంచనా వేసి ఉన్నతాధికారులకు తెలియజేయవలసిన బాధ్యత వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు పై ఉందని కిర్లంపూడి ఎంపీపీ తోట రవి అన్నారు, మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారిని జోకా అమృత, తహసిల్దార్ కెవి మాధవ ఆధ్వర్యంలో పంట నష్టం సర్వే పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీపీ తోట రవి మాట్లాడుతూ గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు సంయుక్తంగా ప్రాథమిక స్థాయిలో ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా పంట నష్టాన్ని అంచనా వేయాలన్నారు.

ఏపీ సీడ్స్ మహిళా కార్మికుల వేతనాలు పెంచాలి

విశాలాంధ్ర తణుకు: ఎ.పి.సీడ్స్ నందు పని చేస్తున్న మహిళా కార్మికుల దినసరి కనీస వేతనం రూ.600లుగా నిర్ణయించి అమలు చేయాలని కోరుతూ మంగళవారం ఎ.పి.సీడ్స్ మహిళా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన తణుకు ఎ.పి.సీడ్స్ కార్యాలయం నందు ఎ.పి.సీడ్స్ జిల్లా మేనేజర్ బి.శారదకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎ.పి.సీడ్స్ మహిళా వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కోనాల భీమారావు మాట్లాడుతూ ఎ.పి సీడ్స్ మహిళా కార్మికుల వేతన సవరణ జరిగి రెండేళ్ళు గడిచిందన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న ధరలతో ఇస్తున్న వేతనాలు సరిపోక కార్మికులు దుర్భర జీవనం సాగిస్తు న్నారన్నారు. తక్షణమే కార్మికుల వేతనాలు పెరుగుతున్న ధరలకనుగుణంగా రోజు వారీ కూలీ రూ.600లకు పెంపుదల చేయాలని భీమారావు కోరారు.ఎ.పి.సీడ్స్ మహిళా వర్కర్స్ యూనియన్ కార్యదర్శి సావారపు దేవి,పసుపులేటి దానమ్మ, వలవల అరుణ కుమారి, ఆరవల్లి దుర్గ పాల్గొన్నారు.

ఆయుధ కర్మాగారం వద్దంటూ తీర్మానం

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : మండలంలోని వంకవారి గూడెం పంచాయతీలో నేవీ ఆయుధ కర్మాగారం ఏర్పాటుపై స్థానిక పంచాయతీ వద్ద గ్రామ సభ సర్పంచ్ కుంజా పార్వతి అధ్యక్షతన జరిగింది. గ్రామసభ పంచాయతీలోని వంకావారిగూడెం, దాట్లవారి గూడెం, చీమల వారిరీడెం తదితర గ్రామాల గిరిజన పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల సర్వం కోల్పోయిన గిరిజనులకు నేటికీ భూమికి భూమి, ప్యాకేజీ ఇవ్వడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని గిరిజనులు మండిపడ్డారు. ఆయుధ కర్మాగారం వస్తే ఉద్యోగాలు వస్తాయి అనేది, అభివృద్ధి అనేది ఉత్తి మాటేనని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు మడకం వెంకటేశ్వరరావు, గిరిజన సంఘం నాయకులు తెల్లం దుర్గారావు, తెల్లం రామకృష్ణ, మడకం శేషారావు, మండల తహసిల్దార్ సుందర్ సింగ్, పంచాయతీ కార్యదర్శి షేక్ ఖాజీ బాబు పాల్గొన్నారు.

బీకేఎం ట్రస్టు ఆర్థికసాయం

విశాలాంధ్ర- మండవల్లి: తుపాను వల్ల పండిన పంట నీటి పాలు కావటంతో మనస్థాపంతో మృతి చెందిన రైతు కుటుంబానికి బికెఎం చారిటబుల్ ట్రస్టు తరపున ఆర్థిక సాయం అందించారు. పెరికె గూడెం గ్రామంలో రైతు బోయిన జయరాజు ఇటీవలి మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న బికెఎం ట్రస్టు అధినేత బికెఎం నాని, విజయలక్ష్మీలు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేలు ఆర్థిక సహాయాన్ని అందించారు.

మార్కెట్ చైర్మన్ వీర్రాజుకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర- మండవల్లి: మార్కెట్ యార్డు చైర్మన్‌గా నియామకమయిన మండవల్లి గ్రామ ప్రముఖుడు, వైసిపి నేత చేబోయిన వీర్రాజుకు అభినందనలు వెల్లు వెత్తుతున్నాయి. మండవల్లి గ్రామ సర్పంచ్ మెండాజాన్సి,వైసిపి నాయకులు మెండాసురేష్‌బాబు దంపతులు వీర్రాజు నివాసంలో శు భాకాంక్షలు తెలిపారు.వీర్రాజు హయాంలో మార్కెట్‌యార్డు ద్వారా రైతులకు మరిన్నిసేవలు అందుతాయని ఆకాంక్షించారు.

పోలీస్ స్టేషన్లో డీఐజీ తనిఖీలు

విశాలాంధ్ర - పాలకొల్లు: పాలకొల్లు పట్టణ పోలీస్ స్టేషన్‌లో డిఐజి జివిజి అశోక్ కుమార్ మంగ ళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహిం చారు. రికార్డులు పరిశీలించారు. కేసుల పురోగతిని అడిగి తెలుసు కున్నారు. బాధ్యతాయుతంగా విధు లు నిర్వహించాలని. ఫ్రెండ్లీ పోలీస్‌గా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. జిల్లా ఎస్‌పి యు.రవి ప్రకాష్, నరసాపురం ఇన్చార్జి డిఎస్ పి పైడేశ్వరరావు, పాలకొల్లు పట్టణ, రూరల్ సిఐ, ఎస్ఐలు పాల్గొన్నారు.

డ్రైనేజీ వ్యవస్థ కుప్పకూలింది

-ఏఎంసీ మాజీ చైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు

విశాలాంధ్ర -భీమవరం: డెల్టాలో ఇంతటి దారుణమైన డ్రైనేజీ వ్యవస్థను మునుపెన్నడూ చూడలేదని ఏఎంసీ మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. భీమవరం రూరల్ కొమరాడ, అనాకోడేరుల్లో వరి పనలను పడవల్లో చేను ఒడ్డుకు తీసుకువస్తున్న రైతులతో వారి సమస్యలను సమస్యలు కోళ్ళ మంగళవారం అడిగి తెలుసుకున్నారు. కోళ్ళ మాట్లాడుతూ తుఫాన్ ముగిసి వారం దాటినా భీమవరం నియోజవర్గంలో వరి రైతుల పరిస్థితి దారుణంగా ఉందని డ్రైన్స్ ఎగదన్నుతున్నాయని పంటలు ఇంకా ముంపులోనే ఉన్నాయని పొలాలు నదులను తలపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నష్టాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని, బాధిత రైతులకు ఇప్పటి వరకు పైసా కూడా నష్ట పరిహారం అందలేదని, కేంద్ర బృందాలను రప్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని కోళ్ళ ఆరోపించారు. పొలాల్లో పడవలు తిరగడం గతంలో ఎప్పుడూ చూడ లేదని నాలుగేళ్లుగా డ్రైన్లను పట్టించుకున్న నాథుడే లేడని కోళ్ల దుయ్య బట్టారు. ఎలా ఉన్న ధాన్యాన్ని అలాగే కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలని కోళ్ళ డిమాండ్ చేశారు

ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర -భీమవరం: ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాల విద్యార్థులు బర్నాల సాయి, వెంపడ పవన్ బాక్సింగ్, రోప్ స్కిప్పింగ్ విభాగాల్లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో మంగళవారం జరిగిన అభినందన కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో పోటీలకు ఎంపికవ్వడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో ఇన్ ఛార్జీ ప్రిన్సిపాల్ డాక్టర్ అరవింద స్వామి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, పి.డి. ఎస్.ధనుంజయ్, శ్రీవిజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, అధ్యాపకులు పి.అమూల్యరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోర్టు క్యాలెండర్ ఎంతో ఉపయుక్తం

-ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లబోయిన రంగారావు

విశాలాంధ్ర -భీమవరం: కోర్టు కేలండర్ న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, కక్షిదారులకు, పోలీసులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లబోయిన రంగారావు అన్నారు. ఐఏఎల్ రూపొందించిన రూపొందించిన 2024 కోర్టు కేలండర్‌ను మంగళవారం భీమవరం కోర్టు సముదాయంలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కోర్టు సెలవులు, ఎంగేజ్మెంట్ తదితరాంశాలపై కేలండర్ అందరికి ఉపయుక్తంగా ఉంటుందని ప్రశంసించారు. కార్యక్రమంలో ఐఏఎల్ జిల్లా సమితి సభ్యులు వై.వి.ఆనంద్, బార్ అసోసియేషన్ కార్యదర్శి పాకా రమేష్ పాల్గొన్నారు.

పుట్రేపు రోడ్డు నిర్మాణానికి కృషి

విశాలాంధ్ర-టి నరసాపురం: పుట్రేపు రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తాను అని పోలవరం శాసన సభ్యుడు తెల్లం బాలరాజు అన్నారు. టి నరసాపురం పంచాయతీలోని గండిగూడెం, పుట్రేపు, ప్రకాష్ నగర్, రుద్ర కోట రాజు గూడెం గ్రామాల్లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి ప్రజా సమస్యలు అడిగి తెలుసు కున్నారు. శిధిలమైన పుట్రేపు రోడ్డును వెంటనే పునరుద్ధరించాలని, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని, నూతన గృహాలు మంజూరు చేసి నిర్మాణంలో వున్న గృహాలకు బిల్లులు మంజూరు చేయాలన్నారు.

శవ రాజకీయం తగదు

విశాలాంధ్ర - తాళ్ళపూడి : దొమ్మేరు బొంతా మహేంద్ర మృతి పై రాష్ట్ర హెూమ్ శాఖ మంత్రి ని టార్గెట్ చేస్తు ప్రతి పక్షాలు విమర్శలు గుప్పించటం అలవాటుగా మార్చుకున్నారని, ముఖ్యంగా టీడీపీ నాయకులు, మాజీ మంత్రి జవహర్ వ్యాఖ్యలు ఎస్సిలలో వర్గ విభేదాలు సృష్టించే విధంగా ఉన్నాయని నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు యాళ్ల బాబూరావు అన్నారు. తాళ్ళపూడి ఎంపిపి కార్యాలయం లో జరిగిన ప్రత్యేక సమావేశంలో పలు వురు దళిత నాయకులు తీవ్రంగా ఖండించారు. బొంతా మహేంద్ర మృతి అడ్డుపెట్టుకుని శవరాజకీయలు చెయ్యటం తగదని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో తాళ్ళపూడి ఎంపీపీ జొన్నకుటి పోసిరాజు, జిల్లా గ్రీవెన్ సెల్ అధ్యక్షులు గూడ విజయరాజు, వైకాపా జిల్లా కార్యదర్శి పిట్టా శ్రీను, గజ్జరం సర్పంచ్ గండి రాంబాబు, ఎంపీటీసీ గుంటి చిన్నబ్బాయి పాల్గొన్నారు.

సీ క్లాస్ లీజు పట్టాల పంపిణీ

విశాలాంధ్ర పెరవలి : చాలా కాలంగా పరిష్కారం జరగని సమస్య ఇప్పుడు జరిగిందని యం యల్ ఏ శ్రీనివాస్ నాయుడు అన్నారు. మండలంలో గల కానూరు అగ్రహారం గ్రామంలో సి-క్లాస్ లంక భూముల లీజు పట్టాలను లబ్దిదారులకు మంగళవారం నిడదవోలు నియోజకవర్గ శాసనసభ్యులు జి.శ్రీనివాస్ నాయుడు అందచేశారు. ఆయన మాట్లాడుతూ 2013వ సంవత్సరం నుండి పరిష్కారం దొరకని సమస్యకు, మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించా మన్నారు. ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసే విధానానికి బదులుగా ఐదేళ్లకు రెన్యూల్ చేస్తూ పట్టాలు అందిస్తున్నారన్నారు.లంక భూముల్లో సాగు చేసే రైతులకు లీజు పట్టాలు రెన్యువల్ సమస్యను గత టీడీపీ ప్రభుత్వ పట్టించు కోలేదన్నారు. కానూరు అగ్రహారం గ్రామంలో లంక భూముల్లో వ్యవసాయం చేసుకునే 69 మంది రైతులకు ఈపట్టాలను మంజూరు చేయించామన్నారు. ఈనాలుగున్నర సంవత్సరాల్లో కానూరు అగ్రహారం గ్రామంలో సుమారుగా రూ.5.41 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు వివిధ దశల్లో జరుగుతున్నాయారు, అలాగే సంక్షేమ కార్యక్రమాలు నిమిత్తం సుమారుగా రూ.18.41 కోట్ల రూపాయలు నేరుగా లబ్దిదారుల ఖాతాలో జమచేశా మన్నారు. ఈకార్యక్రమంలో పెరవలి మండల ఎంపీపీ, గ్రామ సర్పంచ్, రాష్ట్ర డైరెక్టర్,జిల్లా మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు, గ్రామ నాయకులు కార్తకర్తలు పాల్గొన్నారు.

జనసేన ద్వారానే దివ్యాంగుల సమస్యలకు పరిష్కారం

విశాలాంధ్ర - కాకినాడ : జనసేన పార్టీ ద్వారానే దివ్యాంగుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అలాగే దివ్యాంగుల అభివృద్ధికి అడ్డుగా ఉన్న నిబంధనలను ఎత్తివేయాలని జనసేన పార్టీ కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్తా శశిధర్ అన్నారు. కాకినాడలోని సిద్ధార్థ నగర్లో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం దివ్యాంగులతో కలిసి శశిధర్ విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ కాకినాడ నగరంలో ఉన్న ఏటిమొగ ప్రాంతంలో సుమారు 200 మందికి పైగా దివ్యాంగులు ఉన్నారని వీరికి పథకాలు అందటం లేదన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు బడే కృష్ణ, దారపు శిరీష, బర్రె అప్పారావు, విశ్వనాథపల్లి గంగాధర్, బలసాడి ఆదినారాయణ, కర్రి ఆదినారాయణ, మనోహర్ గుప్తా, కర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కత్తిపూడిలో మహా కుంభాభిషేకం

విశాలాంధ్ర - శంఖవరం : శంఖవరం మండలం కత్తిపూడిలో పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని పదకొండవ మహా కుంభాభిషేకం నిర్వహించారు. విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త మంచాల సత్యనారాయణ ఆధ్వర్యంలో 651 కలశాలతో 651 మంది ముత్తైదువులతో ఊరేగింపు నిర్వహించారు. గంగ, యమునా, సరస్వతి, బ్రహ్మపుత్ర, నర్మదా, కృష్ణ, గోదావరి సప్త నదుల జలాలతో 21 మంది వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య మహా కుంభాభిషేకం అత్యంత వైభవోపేతంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు ర్యాలీ సుబ్రమణ్య కుమార్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వైసీపీ టికెట్ ఇస్తే అమలాపురం నుంచి పోటీ

గుడ్ సీడ్ ఫౌండేషన్ అధినేత కుంచె రమణారావు

విశాలాంధ్ర - అమలాపురం/ఉప్పలగుప్తం : అధిష్టానం ఆదేశిస్తే వైఎస్ఆర్‌సిపి తరుపున అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేస్తానని ఉప్పలగుప్తం మండలం చల్లపల్లికి చెందిన గుడ్ సీడ్ పౌండేషన్ అధినేత వైసీపీ నాయకుడు కుంచే రమణారావు వెల్లడించారు మంగళవారం చల్లపల్లిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రమణారావు మాట్లా డారు. 2009 నుండి తాను వైసీపీలో సాధారణ కార్యకర్తగా పనిచేస్తున్నానని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఎన్నికవలన్నదే తన లక్ష్యముగా పనిచేశానని మరోసారి కూడా జగన్ ముఖ్యమంత్రి అవుతారని రమణారావు ధీమా వ్యక్తంచేశారు. పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశానన్నారు.

లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర - కాకినాడ : ఆడ శిశువు పట్ల వివక్షతో జరిగే భ్రూణ హత్యలను నివారించడంతో పాటు డివిజన్ స్థాయిలో లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కాకినాడ రెవెన్యూ డివిజన్ అధికారి ఇట్ల కిషోర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్‌డీవో ఇట్ల కిషోర్..వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, లీగల్, స్త్రీ శిశు సంక్షేమం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి సబ్ డిస్ట్రిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ, డివిజన్ స్థాయి పీసీ, పీఎన్‌డీటీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఆంధ్ర సారస్వత పరిషత్ అంతర్జాతీయ తెలుగు మహాసభలకు నాగాలాండ్ గవర్నర్ శ్రీలా గణేషన్

పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం: ఆంధ్ర సారస్వత పరిషత్ సంస్థ, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అంధ్రమేవ జయతే! అన్న నినాదంతో తెలుగు భాషా వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసే దిశగా జనవరి 5,6,7 తేదీల్లో శ్రీ రాజరాజనరేంద్రుల వారి పట్టాభిషేక మహోత్సవ సహస్రాబ్ది సందర్భంగా సాంస్కృతిక రాజధాని రాజ మహేంద్రవరం, గైట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ తెలుగు మహా సభలకు నాగాలాండ్ గవర్నర్ శ్రీ లా గణేషన్ విచ్చేయనున్నారని పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు శ్రీ చైతన్య రాజులు తెలిపారు. 7 జనవరి 2024 మధ్యాహ్నం 2 గంటలకు జరిగే "ఆంధ్రమేవ జయతే " సభలో వారు ముఖ్య అతిథిగా పాల్గొంటారు. అంధ్ర వ్మాయ వైజయంతి ప్రత్యేక సంచికను ఆవిష్కరించి, సౌజన్యం అందించిన వదాన్యులను సత్కరిస్తారని డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు.

అంగన్‌వాడీ వర్కర్స్ నిరాహార దీక్షలు

విశాలాంధ్ర, ఆచంట: ఆచంటకచేరి సెంటర్లో అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిలుపులో భాగంగా మంగళవారం నిరాహార దీక్షలు చేపట్టారు. అంగన్వాడీ కార్యకర్తలకు సిపిఎం మండల కమిటీ సభ్యులు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు, సిపిఐ జిల్లా ఏరియా నాయకులు సంఘీభావం తెలిపారు.

అంగన్‌వాడీల నిరవధిక సమ్మె

విశాలాంధ్ర - జీలుగు మిల్లి : మండలంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మొత్తం 54 సెంటర్లను మూసివేసామని తమ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె నిర్వహిస్తామని అన్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్ లుగా చేయాలని అన్నారు. సర్వీసులో ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం భీమా ఇవ్వాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీని అమలు చేయాలన్నారు. గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. పాత బిల్లులు బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. . అంగన్వాడీలకు భీమా సౌకర్యం కల్పించాలన్నారు. సుమారు 100 మంది అంగన్వాడీలు హెల్పర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు జ్యోతి. మండల కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు. టీచర్స్ ఉర్ల నాగమణి. తెల్లం ఎస్తేరు. పూర్ణావతి అరుణ భూలక్ష్మి పాల్గొన్నారు.

14,15 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం వద్ద ఆశా వర్కర్ల దీక్ష

విశాలాంధ్ర, పెనుగొండ: ఆశా వర్కర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలని. ఆశా వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలని, పని భారం తగ్గించాలని కోరుతూ ఈనెల 14,15 తేదీలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద 36 గంటల ధర్నా నిర్వహిస్తామని ఆశా వర్కర్ల లీడర్ కంకిపాటి లక్ష్మీ కుమారి తెలిపారు. ఈ మేరకు మంగళవారం సిద్ధాంతం పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ పావనికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆశా లీడర్ లక్ష్మీ కుమారి మాట్లాడుతూ ఆశాలకు కనీస వేతనాలు అమలు చేయాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశాలుగా మార్పు చేయాలని డిమాండ్ చేశారు. ఏ కారణం చేతైనా మరణించిన వర్కర్లకు రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. 5 లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ గా ఇవ్వాలని, మెడికల్ లీవ్స్ అమలు చేయాలని కోరారు. మరణించిన కుటుంబంలో అర్హులైన వారిని ఆశ వర్కర్ గా తీసుకోవాలన్నారు. ఏఎన్ఎం , హెల్త్ సెక్రటరీల నియమాకాలలో ఆశాలకు వెయిటేజీ ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముందుగా ఆశా వర్కర్ల డిమాండ్స్ తో కూడిన పోస్టర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పెనుగొండ మండల కార్యదర్శి ఎస్ వెంకటేశ్వరరావు, ఆర్ వెంకటేష్ పాల్గొన్నారు.

23 మందికి కంటి ఆపరేషన్లు

విశాలాంధ్ర - పాలకొల్లు: లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల సచివాలయం నుండి జెఏఎస్ కార్య క్రమంలో భాగంగా ఇటీవల కంటి పరీక్షలు నిర్వహించి, ఆపరేషన్ లు చేసేందుటకు 23 మందిని ఎంపిక చేశారు. వీరిని మంగళవారం ఏలూరు ఆశ్రమ హాస్పిటల్ కు ఆపరేషన్ నిమిత్తం తరలించినట్లు లంకలకొడేరు పి.హెచ్.సి డాక్టర్ నవ్య జీవన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు. పిహెచ్ఎన్ ఎలిజిబెత్, హెల్త్ సూపర్వైజర్లు ఎస్.కె అమలేశ్వరరావు, డి కమల, ఉదయ్ చందర్, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎమ్ లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కదం తొక్కిన అంగన్ వాడీలు

విశాలాంధ్ర - జగ్గంపేట : జగ్గంపేటలో అంగన్వాడీలు కధం తొక్కారు. అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు జగ్గంపేట గోకవరం రోడ్డులో అంగన్వాడిలు మంగళవారం నిరసన చేశారు. వేతనాలు పెంచాలని, అంగన్ వాడీలను స్కూల్‌తో కలపడం ఆపాలని, గర్భిణీలకు, బాలింతలకు ఫేస్ యాప్ రద్దు చేయాలని, మిని సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని తదితర డిమాండ్లతో ఈ నిరసన చేయడంతో అంగన్వాడిలతో ఆ రోడ్డు నిండిపోయింది. ఈ నిరసన చేస్తున్న శిబిరం వద్దకు నెహ్రూ, టిడిపి నాయకులు చేరుకుని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ రేపు టిడిపి అధికారంలోకి వస్తే కనీస వేతనాలు కల్పిస్తామని, ప్రతి పక్షంలో ఉంటే కనీస వేతానాలు ఇచ్చే వరకు మీతోపాటు పోరాటం చేస్తామన్నారు. మీరు మూడు నెలలు ఓపికగా ఉంటె, వచ్చే టిడిపి ప్రభుత్వంలో న్యాయమైన డిమాండ్స్ పరిష్కరిస్తామన్నారు.

సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు

విశాలాంధ్ర - కరప : సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు చూస్తున్నమని జడ్పిటీసి వై సుబ్బారావు పేర్కొన్నారు. కరప మండలం ఉప్పలంక, గురజనాపల్లి గ్రామాలలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఆ గ్రామాలలో అభివృద్ధి చేసిన పనులు వివరించేందుకు మరోసారి జగన్ సీఎం కావాలనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అధ్యక్షురాలు పెంకె శ్రీలక్ష్మీ సత్తిబాబు పాల్గొని ప్రసంగించారు. ఉప్పలంక సర్పంచ్ బొమ్మిడి నయోమి సతీష్, గురజనాపల్లి సర్పంచ్ శ్రీనివాసరావు ఈ కార్యక్రమాలకు అధ్యక్షత వహించి ప్రజలకు సంక్షేమ పథకాల అమలు తీరిన వివరించి ఆయా పంచాయతీల్లో డిస్ప్లే బోర్డులను ప్రదర్శించారు. పంచాయతీ విస్తరణ అధికారి ఎస్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.